సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 252 | ఆదివారం | 30.03.2025

మన చౌరాస్తా దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులకు, వీక్షకులకు, ప్రకటనకర్తలు, బంధుమిత్రులు , శ్రేయోభిలాషులకు..

శ్రీ విశ్వావసు నామ సంవత్సర

## ఉగాది

## శుభాకాంక్షలు






శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ సకల శుభాలు కలగాలని మనసారా కోరుకుంటూ..

మీ...

**ఉప్పలంచి నరేందర్**

ఎడిటర్, మన చౌరాస్తా,
టీఎస్‌జేయూ ప్రెసిడెంట్ జనగామ జిల్లా





# ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోండి

## ▪ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పైన, ప్రాపర్టీ టాక్స్ వసూలు పైన మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము కట్టారు, పన్ను వసూళ్లు ఎంత మేరకు జరిగాయి అని మున్సిపల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకునేలా దరఖాస్తు దారులకు ఫోన్ చేసి మరోసారి అవగాహన కల్పించాలన్నారు. అలాగే పన్ను వసూళ్లో పురోగతి ఉండాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, టీపీవో ప్రశాంతి పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆసుపత్రి ప్రాంగణంలోనే కలియ తిరిగారు. విశాలమైన వైద్యశాల ప్రాంగణాన్ని సందర్శించారు. భవనాలను పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ యంత్రం పనితీరును స్వయంగా గమనించారు. జిల్లా వైద్యాధికారికి నేరుగా ఫోన్ చేసి విధులకు హాజరుకాని వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి చికిత్స కు వచ్చిన రోగులను ఆప్యాయంగా పలకరించారు. వైద్య సేవలు ఆరా తీసి అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, కుమారస్వామి ఉన్నారు.

# కళాకారుడు రత్నంకు జాతీయ ప్రతిభ నంది అవార్డు

చేర్యాల, మనం చౌరాస్తా : తెలంగాణ ఉద్యమ కళాకారుడు, సాంస్కృతిక సారథి, గాయకుడు పిన్నింటి రత్నం కు జాతీయ ప్రతిభ నంది అవార్డు లభించింది. హైదరాబాదులోని బిఎం బిర్లా సైన్స్ మ్యూజియం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో అవార్డుతో పాటు పురస్కార ప్రశంసా పత్రాన్ని సినీ నటుడు మాజీ శాసనసభ్యుడు బాబు మోహన్, ఆర్గనైజర్ శిరీష రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ సంస్థ వారు ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న వారిని గుర్తించి అవార్డులకు ఎంపిక చేస్తారని తెలిపారు. అందులో భాగంగా గత 30 సంవత్సరాల నుండి కళా రంగానికి తాను చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ ఉద్యమ ధూంధాం గాయకునిగా పాటలను పాడి ప్రజలను చైతన్య పరచడం వల్ల 2025 సంవత్సరానికి తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. రత్నంకు అవార్డు రావడం పట్ల సాహితీవేత్తలు, ఆయన స్వగ్రామమైన ఐనాపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# ఆర్టీఏ మెంబర్‌గా అభిగౌడ్



**జనగామ, మన చౌరాస్తా :** రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) జనగామ జిల్లా మెంబర్గా ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేయగా హైదరాబాద్లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఉత్తర్వు కాపీని అభిగౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్కి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మి, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సింగపురం ఇందిరా, జాన్సీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీఏ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయడంలో తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

# అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఎన్నిక

## ▪ అధ్యక్షుడిగా పార్నంది వెంకటస్వామి



**జనగామ, మన చౌరాస్తా :** డా.బాబు జగ్జీవన్ రామ్, డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవలను పురస్కరించుకొని జనగామ జిల్లాలో ఘనంగా నిర్వహించుటకు షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఉపకులాలు వివిధ సంఘాలనాయకులతో శనివారం సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిచుటకు తగిన సూచనలు సలహాలను వివిధ సంఘల నాయుకులు ప్రతిపదించినారు. అనంతరం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మేడ శ్రీనివాస్, అధ్యక్షుడిగా పార్నంది వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా దూసరి ధనలక్ష్మి, కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శిలుగా గద్దల సాయి కుమార్, కన్నరపు శివ శంకర్, గద్దల కిశోర్, కార్యదర్శి బొట్ల శేఖర్, గజ్వెల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నర్సయ్య, కోశాధికారిగా సుద్దాల కుమారస్వామి, బత్తిని యాదయ్య ఎన్నికయ్యారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం


**చేర్యాల, మన చౌరాస్తా :** నూతనంగా ఎన్నికైన చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెల్ల వీర మల్లయ్య, తాటికొండ ప్రణీత్ లను సిపిఎం నాయకులు శనివారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడిగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి, దాసరి ప్రశాంత్, బండ కింది అరుణ్ కుమార్, తాడూరు రవీందర్, రాళ్ల బండి నాగరాజు పాల్గొన్నారు.



Local News



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గం వివిధ గ్రామాలలో నిరుపేదలు పలు రకాల వ్యాధులతో బాధ పడుతూ వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా ఈ విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి రూ. 9 లక్షల చెక్కులను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించారు. ఆ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు చెక్కులను మంజూరు చేయించిన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నాగపురి కిరణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బన్సీలాల్ నాయక్, జనగామ బ్లాక్ కాంగ్రెస్ క అధ్యక్షుడు దూడల సిద్ధయ్య గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి వేముల మల్లేశం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్ పేట నర్సింగరావు, చీటకోడూరు కరుణాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చిర్రా సత్యనారాయణరెడ్డి, కొన్నే మహేందర్రెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, దాసరి శేఖర్, జయ మల్లేష్, పులిగిల్ల శివ, వెంకిర్యాల రవి, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, యశ్వంతపూర్ శ్రీనివాస్, సౌరబ్ మధు గుప్తా, బుస్సా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**చేర్యాల, మన చౌరాస్తా :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం పట్టణంలోని బాలాజీ సినిమా థియేటర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండా కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు మాట్లాడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత టిడిపిదే అని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి బడుగు బలహీన వర్గాలకు ఒంటినిండా బట్టలు ఇవ్వడమే కాకుండా అందుబాటులోకి విద్యను తెచ్చిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి నారాయణరెడ్డి, పాము శివలింగం, మధు, బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తరిగొప్పుల స్కూల్‌లో 'ఏక్ భారత్'

**నర్మెట, మన చౌరాస్తా :** తరిగొప్పుల ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా హర్యానా కల్చరల్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్యానా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషధారణ, నృత్య ప్రదర్శనలను ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏక్ భారత్, శ్రేష్ట భారత్ ఇన్చార్జి ఉపాధ్యాయిని నాగవెల్లి అనిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులచే హర్యానా వంటకాలు, సంప్రదాయ వేశాధారణలతో నాట్య ప్రదర్శన చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహమ్మద్ యూసుఫ్ పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, తెజావత్ శ్రీనివాస్, మారోజు కవితశ్రీ, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆంగోతు సుజాత,కుర్న మంజుల, సీఆర్పీ మహాలక్ష్మి కన్నారపు అనూష పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్యను పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, రాపాక ఉపేందర్ సహకారంతో 3000 మందికి అన్నదానం చేశారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని దాతలు తెలిపారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని, అన్నదానంతో, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, గొప్ప సంతృప్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు దొడ్డ వెంకటేశ్వర్లు,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజ్జల సోమన్న, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాపాక ఉదయ్, ఆవిరినేని పోతన రావు, అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రెండీ డ్రెస్‌లో తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఇక ఈ మధ్య ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ సూట్‌లో అదిరిపోయింది. ఆ ఫొటోస్ పై మీరు కూడా ఓ లుక్ వేయండి. శ్రీ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది తమన్నా. ఈ మూవీతో అంతగా కలిసిరాలేదు, కానీ ఈ అమ్మడు హ్యాపీడేస్ సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత అక్కినేని నాగచైతన్య నటించిన 100% లవ్ సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఆఫర్స్ క్యూ కట్టాయి. రచ్చ, ఊసరవెల్లి, బద్రీనాథ్ ఇలా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసి టాలీవుడ్ నెంబర్ వన్‌గా సత్తా చాటింది. ప్రస్తుతం ఈ బ్యూటీకి తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ చెక్కేసింది. అక్కడే వరసగా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా తన ఇన్ స్టాలో గ్లామర్ ఫొటోలు షేర్ చేసింది. అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ అవుట్ ఫిట్‌లో ట్రెండీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. బ్లాక్ కోట్‌లో సిల్వర్ అండ్ గోల్డ్ కలర్ క్రిస్టల్స్ స్టోన్స్ తో కూడిన టాప్‌తో అదిరిపోయింది. ఈ డ్రెస్‌లో ఈ ముద్దుగుమ్మ చాలా గ్లామర్‌గా కనిపిస్తుంది. దీంతో ఈ ఫొటోస్ చూసిన ఈ అమ్మడు అభిమానుల చాలా బ్యూటిఫుల్‌గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

